# ప్రశ్నే పురోగతికి సోపానం గీతంలో జాతీయ సైన్స్ దినోత్సవం

## సైన్స్ దినోత్సవంలో సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ మోహన్ రావు వ్యాఖ్య




**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రశ్నించే స్ఫూర్తి, ఉత్సుకత శాస్త్రీయ పురోగతికి సోపానాలని బిట్స్ పిలాని–హైదరాబాదు బయోలాజికల్ సైన్సెస్ విభాగాధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎమెరిటస్, హైదరాబాదులోని సెల్యులార్, మాలిక్యులర్ బయాలజీ కేంద్రం (సీసీఎంబీ) పూర్వ డైరెక్టర్ సీహెచ్. మోహన్ రావు అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గురువారం ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలకోపన్యాసం చేశారు. సర్ సి.వి. రామన్ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశం అపారమైన జ్ఞానం, ప్రతిభను కలిగి ఉన్నప్పటికీ, వాస్తవ ప్రపంచ సమస్యలకు జ్ఞానాన్ని అనుసంధానించడంలో విఫలమవుతున్నా మని ఆవేదన వెలిబుచ్చారు. పరిశీలన, విమర్శనాత్మక ఆలోచన, ఆవిష్కరణలను విద్యార్థులు పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. దేశం యొక్క శాస్త్రీయ వృద్ధికి అర్థవంతంగా దోహదపడటానికి పరిశోధన అవకాశాలు, ఫెలోషిప్ లు, డాక్టోరల్ అధ్యయనాలను చురుకుగా చేపట్టాలని డాక్టర్ మోహన్ రావు హితవు పలికారు. 'సైన్స్ లో భారతీయ మహిళలు -- వికసిత్ భారత్ ను ఉత్ప్రేరకపరచడం' అనే స్ఫూర్తిదాయకమైన ఇతివృత్తంతో, దేశ శాస్త్రీయ పురోగతిని రూపొందించడంలో పరివర్తనాత్మక పాత్ర పోషించిన మార్గదర్శక భారతీయ మహిళా శాస్త్రవేత్తల విశేష కృషిని గౌరవించేందుకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మొక్కల సైటోజెనెటిక్స్ లో తన మార్గదర్శక కృషికి పేరుగాంచిన ప్రముఖ వృక్షశాస్త్రజ్ఞురాలు ఎడవలేత్ కక్కట్ జానకి అమ్మాళ్; 19వ శతాబ్దంలో, సామాజిక అడ్డంకులను ఛేదించి మనదేశపు భారతదేశపు మొట్టమొదటి మహిళా వైద్యురాలిగా నిలిచిన ఆనందిబాయి గోపాల్ రావ్ జోషి; సేంద్రీయ రసాయన శాస్త్రానికి చేసిన అద్భుతమైన కృషికి భారతీయ విశ్వవిద్యాలయం నుంచి సైన్స్ డాక్టరేట్ పొందిన తొలి మహిళ అసిమా ఛటర్జీ; భారతదేశంలో వాతావరణం, వాతావరణ పరిశోధనలను గణనీయంగా అభివృద్ధి చేసిన అన్నా మణి వంటి విశిష్ట మహిళా శాస్త్రవేత్తలకు ఈ వేడుకలలో నివాళులర్పించారు. తొలుత, ప్రొఫెసర్ మోహన్ రావు గీతంలోని ప్రతిష్టాత్మక మూర్తి ల్యాబ్ (అనువాద చొరవలపై బహుళ విభాగ పరిశోధనా విభాగం)ను సందర్శించారు. సహకార పరిశోధన ద్వారా ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించే క్రాస్–డిసిప్లినరీ థింక్ ట్యాంక్ గా పనిచేయడం దీని లక్ష్యం. ఈ సందర్శనలో భాగంగా, డాక్టర్ మోహన్ రావు బయోటెక్నాలజీ, ఫుడ్ ఇంజనీరింగ్ లాబొరేటరీని కూడా ప్రారంభించారు. ఆ తరువాత లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగాల అధ్యాపకులతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం విశిష్ట ఆచార్యులు డాక్టర్ ఎస్. చంద్రశేఖర్, డాక్టర్ బి.వి.ఆర్.టాటా, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్, సెయింట్ జోసెఫ్, స్ఫూర్తి, ప్రగతి డిగ్రీ కళాశాలల నుంచి 500 మంది డిగ్రీ విద్యార్థులు ఈ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతదేశపు మార్గదర్శక మహిళా శాస్త్రవేత్తల వారసత్వాన్ని ప్రతిబింబించడానికి, అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం యొక్క దార్శనికతకు దోహదపడటానికి, వారి నిబద్ధతను పునరుద్ఘాటించడానికి ఈ వేడుకలు విద్యార్థులకు ఒక శక్తివంతమైన వేదికను అందించాయి. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# సదాశివపేట మైనారిటీ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్ఎన్.శంకర్ మండల విద్యాధికారి






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గురువారం రోజు మైనారిటీ గురుకుల పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించారని, కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ కి సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని విద్యార్థులలో సైన్స్ పై జిజ్ఞాసను పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ మోసిన్ మాట్లాడు విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందిచుకొవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వక్త రఫీక్ కూర్ రహామాన్ఎంఆర్సిస్టాప్ అక్బర్ టీచర్స్,పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# మత్తు పదార్థాల మాయలో పడొద్దు... ఆరోగ్యమే అసలైన సంపద

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ పాఠశాల లో మత్తు పదార్థాలు, డ్రగ్స్, మత్తు పానీయాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు కీసర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహించారు. వీ చారిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ బండారి శ్రీనివాస్ రెడ్డి సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కీసర పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ (పీడీకే) డాక్టర్ సింధూజ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ,.. మత్తు పదార్థాలు, డ్రగ్స్, మత్తు పానీయాలు యువత ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని తెలిపారు. ఇవి మెదడు, గుండె, కాలేయం వంటి ముఖ్య అవయవాలపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు మానసిక సమస్యలు, అలవాట్లు పెరగడానికి కారణమవుతాయని చెప్పారు. విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టి ఇటువంటి చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్, మత్తు పానీయాలు వాడటం వల్ల భవిష్యత్తు నాశనం కావడంతో పాటు నేరాలకు కూడా దారి తీసే ప్రమాదం ఉందని




హెచ్చరించారు. వీ చారిటీ ఫౌండేషన్ చైర్మన్ బండారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,... సమాజంలో మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే మత్తు వ్యసనాలపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి (రూ.3000) -- బోయ విఘ్నేశ్వరి (10వ తరగతి), రెండో బహుమతి (రూ.2000) -- సౌభియా (9వ తరగతి),మూడో బహుమతి (రూ.1000) -- సీమా భుష్రా (8వ తరగతి),కన్సోలేషన్ బహుమతి (రూ.1000) -- జగ్గుల కిరణ్ కుమార్ (10వ తరగతి) అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల బీజేపీ సీనియర్ నాయకుడు మెట్టు మహేందర్ యాదవ్, ఉపాధ్యాయులు కె. రవి చంద్రశేఖర్, ఆర్. వెంకటేశ్వర్లు, బి. వెంకటేశ్వర్లు, రామాదేవి, సుభద్రా దేవి, ఆర్. ఆనంద్, డి. సుశీలత, వై. చంద్రారెడ్డి, పి. చందర్, ఏఏపీసీ చైర్మన్ జబీనా ఫాతిమా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ఎస్టి, ఎస్సి, సమస్యలపై జాతీయ ఎస్టి, ఎస్సి,కమిషన్ సబ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను కలిసినా రాష్ట్ర ప్రతినిధుల బృందం



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి వర్గాలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, ముఖ్యంగా ఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్టి ఉద్యోగుల సమస్యలపై గురువారం జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ని ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం సమర్పించింది. రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, పలు శాఖల్లో రిజర్వేషన్లు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల ఈ వర్గాలు తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నాయని కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా ఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్టి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రమోషన్లలో జరుగుతున్న వివక్ష, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి అంశాలపై వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సి, ఎస్టి వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షను అరికట్టేందుకు జాతీయ ఎస్టి కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ని ప్రతినిధి బృందం శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, ఎస్సి, ఎస్టి వర్గాల హక్కులు కాలరాస్తే సహించబోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్బీఎంఐ ప్రధాన కార్యదర్శి బట్టు రాజయ్య నాయక్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్, వై రమేష్, సూర్య నాయక్, కొమరయ్య, బాలు నాయక్, దేవుసింగ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని మనవి వాటిని వదిలేయండి... అక్రమ నిర్మాణ దారులను కపాడుతున్నా కాప్ర టౌన్ ప్లానింగ్ యంత్రాంగం..



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు పేదలను బలి చేస్తూ నిబంధనలు పాటించకుండా అక్రమ నిర్మాణాదారులను కాపాడే ప్రయత్నం కాప్ర టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్నారు అని కాప్ర సర్కిల్లోని ప్రజలు వాపోతున్నారు. నాలా ప్రక్కన షెడ్డు నిర్మాణాన్ని, భారీ ఎత్తున కమర్షియల్ నిర్మాణం మరియు రేకుల భారీ షటర్ల నిర్మాణం చేస్తున్న ఈ అనుమతులు లేని నిర్మాణాలపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోకుండా., కొంతమంది పేద మధ్యతరగతి ఇండ్లను కాప్ర టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేస్తూ పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారు అని సామాన్య మధ్యతరగతి ప్రజలు విస్మయానికి గురాఅవుతున్నారు. ఇలాంటి నిబంధనలు లేని నిర్మాణాలపై పత్రికలలో వచ్చిన వార్తలను టౌన్ ప్లానింగ్ అధికారులు పెడచెవున పెడుతున్నారు. అలాంటి,కాప్ర టౌన్ ప్లానింగ్ అధికారులు మధ్య తరగతి ఇండ్లను మాత్రం ఎందుకు సీజ్ చేస్తున్నారు అని కాప్ర ప్రజలు విస్మయానికి గురవుతున్నారు.

నిబంధనలు లేని నిర్మాణాలపై ఆ ఏరియా చైన్ మేన్ లకు సమాచారం ఇచ్చినా వారి పని తీరు పారదర్శకంగా లేకుండా పోయింది. అలాంటి అక్రమ నిర్మాణాల పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. చైన్ మేన్ లను ఇందుకు సంబంధించి సమాధానం అడిగినప్పుడు... ఇందులో మా ప్రయత్నం మేము చేసాము.ఇకపై పూర్తి అధికారం పైఅధికారి చేతిలో ఉన్నాయి ,అందువల్లనే ఆలస్యం అవుతుంది అని చైన్ మెన్లు సమాధానం ఇస్తున్నారు. ఇంతకుముందు భారీ ఎత్తున కొన్ని నిబంధనలు లేని నిర్మాణాలని సీజ్ చేశారు. మరి నాలా ప్రక్కన షెడ్డు, అనుమతులు లేని భారీ కమర్షియల్, మరియు భారీ రేకుల షటర్ల నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కాప్ర మున్సిపల్ ప్రజలు అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు..

1)కాప్ర వంపుగూడ రోడ్డు శనివారం మార్కెట్ రోడ్డులో రెండు ప్లాట్లలో (చోట్లా)రేకుల శెటర్లా నిర్మాణ., పెంటహౌస్, గ్రౌండ్ నిర్మాణం.

2) వాసవి శివ నాగర్ డిమార్ట్ రోడ్డు రేకుల శెటర్లా నిర్మాణం.

3) కాప్ర ఓల్డ్ విలేజ్ రోడ్ లో పాత ఇంటి నీ కమర్షియల్ గా శెట్టర్ల నిర్మాణం..

4) చర్లపల్లి డివిజన్ లక్మినగర్ లో పాత రేకుల షెడ్డు లలో మళ్ళీ కమర్షియల్ గా శెట్టర్ల నిర్మాణం.

5) మల్లాపూర్ లో నీ గ్రీన్ హిల్స్ కాలనీ లో కమర్షియల్ గా శెట్టర్ల నిర్మాణం.

పై వాటి పై ఇకనైనా కాప్ర టౌన్ ప్లానింగ్ అధికారులు పైనా పేర్కొన్నా నిర్మాణాలపై ఇంతకు ముందు కొన్ని సీజ్ చేసినా తరహా లో పై వాటి పై కూడా విచారణ చేపట్టి చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డి కి పరమేశ్వర్ రెడ్డి, జంగయ్య యాదవ్ శుభాకాంక్షలు..

**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు పరమేశ్వర్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి గురువారం వేం నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంపీ ఈటలను కలిసిన కాప్రా ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం...



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రధాన పత్రికలు సీనియర్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గురువారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రధాన పత్రికల ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన సంపూర్ణ తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జ్యోతిర్మయ చారి, ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్, కోశాధికారి వట్టిపల్లి సురేష్, ఉపాధ్యక్షులు పలుగుల పవన్, లక్కిడి బాల్రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి గడ్డమీద బాలరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కేసి మోహన్, క్యాసాని సత్యనారాయణ, సహదేవా చారి, వేముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ... హర్షం వ్యక్తం చేసినా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ రేషన్ షాపుల వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జనాలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా మూడు నెలల రేషన్ ను ఒకేసారి ఇవ్వడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బిజెపి సీనియర్ నాయకుడు కౌకుంట్ల చంద్ర రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో జరగని ముద్ర వేసుకున్నాడని కౌకుంట్ల చంద్ర రెడ్డి అన్నాడు రానున్న రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలను సర్వసమానంగా చూసే విధంగా ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు రేషన్ షాప్ ల వద్ద వందల సంఖ్యలో క్యూ లైన్ కట్టడం వల్ల వేసవి దృష్టిలో ఉంచుకొని మోడీ ఈ నిర్ణయం తీసుకోవడంపై కౌకుట్ల చంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ భువన్ కుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్/**ప్రతిమ సింగ్ గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మెదక్ జిల్లా జర్నలిస్ట్ భువన్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానంకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ బుక్స్, పెన్స్ బహుమతిగా ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ శిక్షణ పూర్తి చేసుకుని నేరుగా మెదక్ జిల్లాకు నియామకం కావడం హర్షణీయమని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మీ సేవలు నిరుపేదలకు న్యాయం జరిగేలా మీ పాలన ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించుకోవాలి -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతిరిది** (ఆంజనేయులు )గురువారం కలెక్టర్ కార్యాలయంలో పి ,యం సూర్యఘర్ ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రధానమంత్రి సూర్య గార్ పథకం ద్వారా గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఈ వాహనం మెదక్ జిల్లాలోని వివిధ మండలాలు,గ్రామాలు పర్యటించి పథకం గురించి అవగాహన కల్పించి పథకం యొక్క ప్రయోజనాలను ఎలా పెంపొందించాలో మార్గనిర్దేశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో జీవశాస్త్రము మరియు కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలోరెండు రోజుల జాతీయ సదస్సును దిఫ్యూచర్ ఆఫ్ లైఫ్ సైన్స్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మరియు బయోలాజికల్ రీసెర్చ్ అనే అంశముపై నిర్వహించడం జరుగుచున్నదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారుఈ సదస్సు మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా విభాగం సంయుక్త డైరెక్టర్లు అయినా మరియు ముఖ్య అతిథులుగా హాజరై, జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగిందని తెలిపినారు. కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్ మరియు ప్రొఫెసర్ బాలభాస్కర్లు మాట్లాడుతూ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించడం సంతోషమని ఈ సదస్సుకు ఎంపిక చేయబడిన అంశము జీవశాస్త్రములో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉందని సాంకేతిక సెషన్లలో వచ్చే నిపుణులు వారి సూచనలను దృష్టిలో ఉంచుకొని సదస్సును విజయవంతం చేయాలని కోరినారు అదేవిధంగా రాష్ట్రంలోని ప్రధాన కళాశాలలో తారా ప్రభుత్వ కళాశాల ఒకటని ఈ కళాశాల అభివృద్ధికి కావలసిన పూర్తి సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు. ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా మొదటి రోజు జరిగిన టెక్నికల్ సెషన్లలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ మంజరి కిరణ్ సిస్టమ్స్ అండ్ కంప్యూటేషనల్ బయాలజీ అనే అంశంపైఅసిస్టెంట్ ప్రొఫెసర్ బయోకెమిస్ట్రీ ఆధునిక కాలములో జీవశాస్త్రము పై దాని ప్రభావము అనే అంశముపై జవహర్లాల్ నెహ్రూ టెక్నోలజికల్ విశ్వవిద్యాలయము సుల్తాన్పూర్ ప్రిన్సిపల్ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతిడియర్ విశ్వనాథ మాట్లాడుతూ ఆధునిక పరిశోధనలన్నీఇంటలిజెన్స్ పైననే ఆధారపడినవని ఇది భవిష్యత్తు పరిశోధనా రంగంలో అనేక మార్పులకు కారణమవుతుందని తెలిపినారు ఈ సదస్సు ద్వారా లైఫ్ సైన్స్ మరియు కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ రంగాలలో తాజా పరిశోధనలు మరియు అభివృద్ధులపై రాష్ట్రములోని వివిధ విశ్వవిద్యాలయాల నుండి వచ్చిన పరిశోధకులు వివిధ రాష్ట్రాల నుండి వచ్చినటువంటి పరిశోధకులు ఈ సదస్సులో తాము వివిధ రంగాలపై చేసిన పరిశోధనా పత్రాలను సమర్పించడం జరిగిందిఈ రెండు రోజుల జాతీయ సదస్సుకు మంచి స్పందన రావడము పట్ల కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందముఈ సదస్సును నిర్వహించినటువంటి జీవశాస్త్ర మరియు కంప్యూటర్ విభాగాలు సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమములో రాష్ట్రములోని వివిధ కళాశాలకుచెందిన అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్స్ వివిధ రాష్ట్రాల నుండి రీసెర్చ్ స్కాలర్స్ఈ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ నాగప్రసాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్ కళాశాల అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పరిశ్రమలు భాగస్వామి మరింత పెరగాలి :పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ కేంద్రంలో న్యూలాండ్ పరిశ్రమ సౌజన్యంతో 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని గురువారం ఉదయం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక వసతులతో భవనాలు నిర్మించి విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సైతం ఉన్నత లక్ష్యంతో చదివి. పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, పరిశ్రమ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపల్ లో సింగపూర్ లెనిన్ ఫౌండేషన్ సహకారంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత త్రాగునీటి సదుపాయం :మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** (ఆంజనేయులు )మెదక్ మున్సిపాలిటీలో ఏ సి ఓ ఎం.(ఆటోమెటిక్ క్లోరినేషన్ ఢ ఆన్లైన్ మానిటరింగ్) సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా (ఎస్ డబ్ల్యూ ఎన్ ఐ) వారు మెదక్ మున్సిపాలిటీ సందర్శించి సింగపూర్ లెనిన్ ఫౌండేషన్ సహకారంతో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో సురక్షిత తాగునీటి సదుపాయాలను మెరుగుపరచడానికి ఏ సి ఓ ఎం.పని చేస్తోందనీ.ఈ వ్యవస్థ పట్టణంలోని ప్రజలకు మంచినీటి సరఫరా చేయు ఈ ఎల్ ఎస్ ఆర్.లలో నిల్వ చేసిన నీటిని స్వయంచాలక క్లోరినేషన్ ద్వారా శుద్ధి చేస్తుందనీ రిసిడ్యువల్ క్లోరిన్,టిడిఎస్,పీహెచ్ ఉష్ణోగ్రత వంటి ముఖ్యమైన నీటి నాణ్యత ప్రమాణాలను రియల్-టైమ్లో పర్యవేక్షిస్తుందని ఏ సి ఓ ఎం. (ఆటోమేటిక్ క్లోరినేషన్ ఢ ఆన్లైన్ మానిటరింగ్)సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా (ఎస్ డబ్ల్యూ ఎన్ ఐ) వారు సింగపూర్ లెనిన్ ఫౌండేషన్ వారితో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజుతో చర్చించడం జరిగింది.ఇట్టి విషయంలో చైర్ పర్సన్ పట్టణ ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించడమే తమ లక్ష్యం అని, ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టే (ఏ సి ఓ ఎం)సంస్థ వారికి మెదక్ మున్సిపాలిటీ



నుండి కావలసిన సహాయ సహ కారాలు అందించబడ తాయని చైర్పర్సన్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు 20 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ మన్సూర్ అహ్మద్, మున్సిపల్ డీ.ఈ.ఏ.ఆర్. మహేష్,నాయకులు ఇప్ప భరత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్

### మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** (ఆంజనేయులు )తెలంగాణ ప్రభుత్వం తేదీ. 06.03.2026 నుండి 12.06.2026 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టే 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి చర్చించుటకు గురువారం రోజు అనగా 05.03.2026 సాయంత్రము 4.00 గంటలకు మెదక్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు,వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కౌన్సిలర్లతో మున్సిపల్ సిబ్బంది తో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మున్సిపాలిటీ నుండి చేపట్టవలసిన వివిధ శానిటేషన్ పనులను ప్రభుత్వము వారు జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం చేపట్టుట గురించి చర్చించడం జరిగినది.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు,వైస్ ఛైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శానిటేషన్ నకు సంబంధించిన వివిధ పనులను పట్టణంలో అన్ని వార్డుల్లో అందరం కలిసి కట్టుగా విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది. ఇట్టి విషయంలో స్పెషల్ డ్రైవ్ టీం ఏర్పరిచి శానిటేషన్ పనులను అన్ని వార్డులలో సంపూర్ణంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ని మరియు సిబ్బందిని చైర్ పర్సన్ ఆదేశించినారు.ఈ కార్య క్రమంలో చైర్ పర్సన్ తో పాటు,మున్సిపల్ కమిషనర్,వైస్ చైర్మన్,అన్ని వార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్,మున్సిపాలిటీ డిఈ,మేనేజర్,సీనియర్ అసిస్టెంట్లు,ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి**( ఆంజనేయులు )మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. , మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం -- ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత , రక్షణ -- డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు--విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు.మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. , ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్‌ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాది పై ఎస్సై చేయి వేసుకోవడం హేయమైన చర్య

## మెదక్ జిల్లా కోర్టు ప్రధాన గేటు వద్ద న్యాయవాదుల నిరసన




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** (ఆంజనేయులు )మెదక్ న్యాయవాది సతీష్ పై పాపన్నపేట ఎస్ఐ చేయి వేసుకోవడం హేయమైన చర్య అని మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్కంటి రాములు అన్నారు.గురువారం న్యాయవాది సతీష్ పై పాపన్నపేట ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ చేయి వేసుకోవడం పట్ల గురువారం మెదక్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కోర్టు ప్రధాన గేటు వద్ద న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్కంటి రాములు మాట్లాడుతూ తన కు జరిగిన రోడ్డు ప్రమాదం పైన కేసు పెట్టేందుకు వెళ్ళిన తమ సహచర న్యాయవాది నీ దుర్భాషాలు ఆడుతూ తన పైన చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.న్యాయవాదిగా తనకు తను పరిచయం చేసుకున్నప్పటికీ తన కు జరిగిన యాక్సిడెంట్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన సతీష్ పై చేయి చేసుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాడి చేసినటువంటి ఎస్సై పై ఎన్ఐఆర్ నమోదయ్యేంత వరకు న్యాయవాద వృత్తులను బహిష్కరిస్తూ నిరసన తెలుపడం జరుగుతుందన్నారు.ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ తక్షణమే జోక్యం చేసు కోవాలని లేని పక్షంలో రాష్ట్ర డిజిపి,ఐజీ జోక్యం చేసుకొని పాపన్నపేట ఎస్ఐ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జనార్ధన్ రెడ్డి,ఫజల్ అలీ,జీవన్ రావు, రవీందర్,వెంకటేశం,రామ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాజిపల్లి అటవీ ప్రాంతంలో చిరుత మళ్లీ భయాందోళన



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మండలం గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని కాజిపల్లి అటవీ ప్రాంతంలో చిరుత మళ్లీ భయాందోళన సృష్టించింది. శుక్రవారం కాజీ చెరువు సమీపంలో మేత మేస్తున్న లేగదూడ పై దాడి చేసి చంపింది. చిరుత లేగదూడను చంపుతుండగా సమీపంలో ఉన్న గొర్రెల కాపరి గమనించాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. కాజిపల్లి అటవీ ప్రాంతంలో చాలా రోజులుగా చిరుత సంచరిస్తోందని స్థానికులు చెబుతున్నారు. వరుసగా జరుగుతున్న ఘటనలతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొందిమృతి చెందిన లేగదూడ కాజిపల్లి గ్రామానికి చెందిన గద్దె కృష్ణ అనే రైతుదిగా గుర్తించారు.

# గల్ఫ్ బాధితుల గోడు వినండి సార్

## "పొట్టకూటి కోసం గల్ఫ్ పోయినవారి కోసం తిండి తిప్పలు మానేసి టీవీల ముందు ఉంటూ వారి బాధలను ఎల్లబోచ్చుకున్న పోతారం గ్రామస్తులు










**దుబ్బాక,వాస్తవ తెలంగాణ న్యూస్:** దేశం కానీ దేశం ఎడారిదేశం దుబాయ్ సౌదీ దేశాలకు వెళ్లి రెండు రాళ్లువెనకేసుకుని కుటుంబాన్ని.పోషించుకుందామని వెళ్లిన ఇక్కడి వలస కూలీలకు గల్ఫ్ దేశంలో జరుగుతున్న. యుద్ధంతో అక్కడ ఉన్నవారికి ఏం జరుగుతుందో నన్న ఇక్కడున్న వారి కుటుంబ సభ్యులు అక్కడ ఉన్న వారి భయపడవద్దంటూ వాస్తవ తెలంగాణ తో వారి బాధను తెలియజేసుకున్నారు.. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారం గ్రామం నుండి గల్ఫ్ దేశాలకు బతుకుదెరువు కోసం. రకరకాల కూలి పనులకు వెళ్లి అక్కడ ఉన్నారు ఇక్కడి ప్రాంత వాసులు ఈ మధ్యకాలంలో ఇరాన్ అమెరికా మధ్యయుద్ధాలు జరుగుతున్న నేపద్యంలో ఇక్కడ నుండి వెళ్లిన కూలీలు అక్కడ ఉండి పోవడంతో ఇక్కడ ఉన్న వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో సుమారు 50 మంది ఈ పైచిలకే గల్ఫ్ దేశాల్లో ఉన్నారు సందర్భంగా ఇక్కడ ఉన్న వారి కుటుంబ సభ్యులు అక్కడున్న వారి కుటుంబ సభ్యులకు జ2 తెలంగాణ ద్వారా సమాచారం అందించారు మీరు భయపడకండి డ్యూటీలకు వెళ్లకున్న సరే రూము. నుండి వెళ్లకండి అంటూ తెలియజేస్తున్నామని అన్నారు మీ దగ్గర డబ్బులు లేకున్నా ఇక్కడి నుండి మేము పంపించి మిమ్ములను రక్షించుకుంటామని అంటున్నారు. నిరంతరం ఇక్కడ నుండి ఫోన్ టచ్ లో ఉంటూ ఎప్పటికప్పుడు వారి బాగోగులు తెలుసుకుంటున్నారు అంతేకాకుండా ఇక్కడున్నవారు తల్లిదండ్రులైతే దీవెనలు ఇస్తున్నారు భార్యలైతే చల్లగా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

# తారా కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో జీవశాస్త్రము మరియు కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సును "ది ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ సైన్స్: కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మరియు బయోలాజికల్ రీసెర్చ్ అనే అంశముపై నిర్వహించడం జరుగుచున్నదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ సదస్సు మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా విభాగం సంయుక్త డైరెక్టర్లు అయినా Prof. Balabhaskar eT]jáTT Prof. Rajendar Singh ముఖ్య అతిథులుగా హాజరై, జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగిందని తెలిపినారు. కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్ మరియు ప్రొఫెసర్ బాలభాస్కర్లు మాట్లాడుతూ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించడం సంతోషమని ఈ సదస్సుకు ఎంపిక చేయబడిన అంశము జీవశాస్త్రములో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉందని సాంకేతిక సెషన్లలో వచ్చే నిపుణులు వారి సూచనలను దృష్టిలో ఉంచుకొని సదస్సును విజయవంతం చేయాలని కోరినారు అదేవిధంగా రాష్ట్రంలోని ప్రధాన కళాశాలలో తారా ప్రభుత్వ కళాశాల ఒకటని ఈ కళాశాల అభివృద్ధికి కావలసిన పూర్తి సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు. ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా మొదటి రోజు జరిగిన టెక్నికల్ సెషన్లలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ మంజరి కిరణ్ " సిస్టమ్స్ అండ్ కంప్యూటేషనల్ బయాలజీ అనే అంశంపై, Dr. Shashi Kiran, అసిస్టెంట్ ప్రొఫెసర్, బయోకెమిస్ట్రీ- ఆధునిక కాలములో జీవశాస్త్రము పై దాని ప్రభావము అనే అంశముపై, జవహర్లాల్ నెహ్రూ టెక్నోలజికల్ విశ్వవిద్యాలయము, సుల్తాన్పూర్ ప్రిన్సిపల్ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి Dr. S. Viswanada మాట్లాడుతూ ఆధునిక పరిశోధనలన్నీ ఇంటలిజెన్స్ పైననే ఆధారపడినవని ,ఇది భవిష్యత్తు పరిశోధనా రంగంలో అనేక మార్పులకు కారణమవుతుందని తెలిపినారు. ఈ సదస్సు ద్వారా లైఫ్ సైన్స్ మరియు కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ రంగాలలో తాజా పరిశోధనలు మరియు అభివృద్ధులపై రాష్ట్రములోని వివిధ విశ్వవిద్యాలయాల నుండి వచ్చిన పరిశోధకులు వివిధ రాష్ట్రాల నుండి వచ్చినటువంటి పరిశోధకులు ఈ సదస్సులో తాము వివిధ రంగాలపై చేసిన పరిశోధనా పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ రెండు రోజుల జాతీయ సదస్సుకు మంచి స్పందన రావడము పట్ల కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందము ఈ సదస్సును నిర్వహించినటువంటి జీవశాస్త్ర మరియు కంప్యూటర్ విభాగాలు సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో రాష్ట్రములోని వివిధ కళాశాలకు చెందిన అధ్యాపకులు ,రీసెర్చ్ స్కాలర్స్, వివిధ రాష్ట్రాల నుండి రీసెర్చ్ స్కాలర్స్, ఈ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ నాగప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్, కళాశాల అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్‌నకు ఊరట.. యుద్ధ చర్యల నియంత్రణపై డెమోక్రాట్ల ప్రయత్నం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

యునైటెడ్ స్టేట్స్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు కాంగ్రెస్ సభ్యులు సిద్ధమవుతున్నారు. ఈ తీర్మానంపై నేడు చర్చ జరిగే అవకాశం ఉందని అమెరికా మీడియా నివేదికలు పేర్కొంటున్నాయి.

**రిపబ్లికన్ మద్దతు కీలకం..**

ట్రంప్ సైనిక చర్యలను నియంత్రించాలంటే డెమోక్రాట్లకు మాత్రమే మెజారిటీ సరిపోదని నిపుణులు చెబుతున్నారు. అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన కొంతమంది సభ్యులు కూడా మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే సెనేట్‌లో ఇప్పటికే తీర్మానం ఓడిపోవడంతో హౌస్‌లోనూ ఇదే పరిస్థితి తలెత్తే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు.

**యుద్ధ నిర్ణయాలపై చట్టపరమైన చర్చ..**

ట్రంప్ తీసుకున్న యుద్ధ నిర్ణయాలను కోర్టులో సవాలు చేయవచ్చా అనే అంశంపై అమెరికాలో విస్తృత చర్చ సాగుతోంది. కొందరు న్యాయ నిపుణులు కాంగ్రెస్ అనుమతి లేకుండా చేపట్టిన సైనిక చర్యలపై న్యాయపరమైన పోరాటం జరగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**రాజకీయంగా కీలక పరిణామం..**

ఈ పరిణామం అమెరికా రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. యుద్ధ నిర్ణయాల్లో అధ్యక్షుడి అధికారాలు ఎంతవరకు ఉండాలి? కాంగ్రెస్ పాత్ర ఏమిటి? అనే అంశాలు మరోసారి చర్చకు వస్తున్నాయి.

**సెనేట్‌లో తీర్మానం చర్చ..**

సెనేట్‌లో తీర్మానం ఓడిపోవడంతో ట్రంప్‌కు తాత్కాలిక ఊరట లభించినప్పటికీ, హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో చర్చ జరగబోతున్న తీర్మానం మరోసారి రాజకీయ వేడిని పెంచే అవకాశం ఉంది. అయితే ఆ తీర్మానం కూడా అమల్లోకి వచ్చే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

# చర్చలతోనే.. శాంతిస్థాపన

## యుద్ధం సమస్యలకు పరిష్కారం కాదు

- ఉక్రెయిన్ నుంచి మధ్య ఆసియా వరకు ఉద్రిక్తతలే
- ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

**వాస్తవ తెలంగాణ న్యూస్:** ఏ సమస్యకైనా యుద్ధం పరిష్కారం కాదని, చర్చలు ద్వారా అన్నింటిని పరిష్కరించుకోవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఇరాన్, ఉక్రెయిన్ యుద్ధాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ సమస్యకైనా సైనిక యుద్ధం పరిష్కారం కాదని వ్యాఖ్యానించారు. ఇరాన్ పరిస్థితులు, రష్యా – ఉక్రెయిన్ యుద్ధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా సమస్యలకు పరిష్కారం యుద్ధరంగంలో కాదని.. చర్చలు దౌత్యంలోనే ఉందని స్పష్టం చేశారు.

**దౌత్య మార్గాన్ని అనుసరించాలి..**

ప్రపంచ దేశాలు సంభాషణ, దౌత్య మార్గాన్ని అనుసరించాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గించేందుకు శాంతియుత పరిష్కారం అవసరమని వ్యాఖ్యానించారు. భారత్ ఎప్పటినుంచో శాంతి, సంభాషణ, దౌత్యానికి మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల మానవ నష్టం పెరుగుతుందని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు.



# మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటు?

## మావోయిస్టు అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి ఢిల్లీలో లొంగిపోయినట్లు వార్తలు సంచలనం



**హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్:** దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి ఢిల్లీలో లొంగిపోయినట్లు వార్తలు సంచలనం సృష్టిస్తున్నాయి. అమిత్ షా, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో సరెండర్ జరిగే అవకాశంపై ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. మావోయిస్టు ఉద్యమానికి నాలుగు దశాబ్దాల పాటు దిశానిర్దేశం చేసిన అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతిఢిల్లీలో లొంగిపోయినట్లు వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. కేంద్ర నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆయన ఇప్పటికే ఢిల్లీలో భద్రతా అధికారుల అదుపులో ఉన్నారని, త్వరలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగుబాటు ప్రకటన చేయించే అవకాశముందని తెలుస్తోంది. దేశంలో నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలించాలి అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల నేపథ్యంలో ఈ పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఐజీ బి. సుమతి ప్రస్తుతం ఢిల్లీలో ఉండటం ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తోంది. ఇటీవల మావోయిస్టు నాయకులు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి తదితరులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయిన నేపథ్యంలో గణపతి కూడా ప్రధాన స్రవంతిలోకి రావడానికి ఆసక్తి చూపినట్లు సమాచారం.

**ఢిల్లీలో తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఐజీ బి. సుమతి ప్రస్తుతం ఢిల్లీలో ఉండటం రాజకీయ, భద్రతా వర్గాల్లో చర్చకు దారి తీసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన సమావేశంలో ఇటీవల జరిగిన మావోయిస్టుల లొంగుబాట్లు, కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కాగార్ పురోగతిపై సమీక్ష జరిగినట్లు సమాచారం. ఇదే సమావేశంలో గణపతి లొంగుబాటు అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర నిఘా సంస్థలు ఆయనతో పాటు మరికొందరు మావోయిస్టు నేతలు కూడా నేపాల్ ప్రాంతంలో ఉన్నారా అనే అంశంపై పరిశీలిస్తున్నట్లు సమాచారం. మావోయిస్టు ఉద్యమానికి నాలుగు దశాబ్దాల పాటు దిశానిర్దేశం చేసిన అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతిఢిల్లీలో లొంగిపోయినట్లు వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. కేంద్ర నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆయన ఇప్పటికే ఢిల్లీలో భద్రతా అధికారుల అదుపులో ఉన్నారని, త్వరలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగుబాటు ప్రకటన చేయించే అవకాశముందని తెలుస్తోంది. దేశంలో నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలించాలి అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల నేపథ్యంలో ఈ పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఐజీ బి. సుమతి ప్రస్తుతం ఢిల్లీలో ఉండటం ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తోంది. ఇటీవల మావోయిస్టు నాయకులు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి తదితరులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయిన నేపథ్యంలో గణపతి కూడా ప్రధాన స్రవంతిలోకి రావడానికి ఆసక్తి చూపినట్లు సమాచారం.**ఢిల్లీలో తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఐజీ బి. సుమతి ప్రస్తుతం ఢిల్లీలో ఉండటం రాజకీయ, భద్రతా వర్గాల్లో చర్చకు దారి తీసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన సమావేశంలో ఇటీవల జరిగిన మావోయిస్టుల లొంగుబాట్లు, కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కాగార్ పురోగతిపై సమీక్ష జరిగినట్లు సమాచారం. ఇదే సమావేశంలో గణపతి లొంగుబాటు అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర నిఘా సంస్థలు ఆయనతో పాటు మరికొందరు మావోయిస్టు నేతలు కూడా నేపాల్ ప్రాంతంలో ఉన్నారా అనే అంశంపై పరిశీలిస్తున్నట్లు సమాచారం.




**అనారోగ్యం.. కుటుంబ విజ్ఞప్తుల ప్రభావం**

గత కొంతకాలంగా గణపతి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం. వృద్ధాప్య సమస్యలతో పాటు ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో సాధారణ జీవితం గడపాలని ఆయన భావించినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు కూడా ఆయన్ను లొంగిపోవాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రభుత్వం ప్రకటించిన పునరావాస ప్యాకేజీలు, వైద్య సహాయం వంటి అంశాలు కూడా ఆయన నిర్ణయంపై ప్రభావం చూపినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వెలువడితే, ఆయన తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుబాటు ప్రక్రియ పూర్తయ్యే అవకాశముంది.

**టీచర్ నుంచి అండర్‌గ్రౌండ్ నాయకుడిగా... గణపతి విప్లవ ప్రస్థానం**

తెలంగాణలోని జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామంలో 1949 జూన్ 16న జన్మించిన ముప్పాళ్ల లక్ష్మణరావు తొలుత ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. వరంగల్‌లో బీఈడీ చదువుతున్న సమయంలో విప్లవ భావజాలం వైపు ఆకర్షితులై 1970ల మధ్యకాలంలో అజ్ఞాతంలోకి వెళ్లారు. తరువాత పీపుల్స్ వార్ గ్రూప్ (గ్రాఔ+) లో చేరి ఉద్యమ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించారు. 1992లో పార్టీ వ్యవస్థాపకుడు కొండపల్లి సీతారామయ్యతో విభేదాల తర్వాత గణపతి పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2004లో పీపుల్స్ వార్ గ్రూప్, మావోయిస్ట్ కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా విలీనమై సీపీఐ (మావోయిస్టు) గా ఏర్పడటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ విలీనంతో ఉత్తర నుంచి దక్షిణ భారతదేశం వరకు విస్తరించిన 'రెడ్ కారిడార్'వ్యూహం బలపడింది.

**సంచలన దాడులు.. తరువాతి వైఫల్యాలు**

గణపతి నాయకత్వంలో మావోయిస్టులు పలు సంచలన ఘటనలకు పాల్పడ్డారు. 2003లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై తిరుమల అలిపిరి వద్ద జరిగిన మ్యాగ్నెటిక్ మైన్స్ దాడి, 2008లో ఒడిశా బలిమెల జలాశయంలో గ్రేహౌండ్స్ బోటుపై దాడి, 2010లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ వద్ద 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటన, 2013లో బస్తర్ జిల్లాలో జిరం లోయలో కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్‌పై దాడి వంటి సంఘటనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. అయితే కాలక్రమేణా భద్రతా దళాల చర్యలు తీవ్రతరం కావడంతో మావోయిస్టు సంస్థ బలహీనపడింది. 2018లో ఆరోగ్య కారణాలతో గణపతి ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసి బాధ్యతలను నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ కు అప్పగించారు. అప్పటి నుంచి ఆయన పార్టీ సలహాదారుడిగా కొనసాగుతున్నారు.నాలుగు దశాబ్దాలకు పైగా అజ్ఞాత జీవితాన్ని గడిపిన గణపతి లొంగుబాటు నిజమైతే, భారత మావోయిస్టు ఉద్యమ చరిత్రలో ఒక సుదీర్ఘ అధ్యాయం ముగిసినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మోహన్ రావు పేటలో ఈసీసీ డే, చిన్నారులకు అన్నప్రాసన



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 05 : కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో బుధవారం ఈసీసీ డే (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ ఎడ్యుకేషన్) కార్యక్రమం, అన్న ప్రాసన, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నరికెళ్ళ లతిక నరేష్ మాట్లాడుతూ..చిన్నపిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యా అభివృద్ధి గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం స్కూల్ ఆక్టివిటీస్ చేయించారు. ప్రాంతీయ కళలు గూర్చి పిల్లలకు వివరించారు. చిన్నారుల భవిష్యత్తు బలంగా ఉండాలంటే బాల్య దశ నుంచే సరైన శ్రద్ధ అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్, అంగన్వాడీ టీచర్లు, ప్రణయ, పద్మ, లక్ష్మి, తల్లులు, పిల్లలు, ఆయాలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 05 : ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగం ప్రణీత దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం సందర్భంగా ఆ దంపతుల ఆహ్వానం మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం ముఖ్య అతిథిగా హాజరై, కొత్తపల్లి లింగం ప్రణీత కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కానుకగా చీరను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, సర్పంచ్ శీలం సురేందర్, ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్, ఎంపీవో వాసవీ, కార్యదర్శి అజయ్, మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ మల్లేశం, సర్పంచ్ లు గోడిసెల గంగాధర్, సంగేపు మహేష్, మాజీ ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు, అర్బన్ మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల "కరపత్రం" ఆవిష్కరణ



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 05 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు అధికంగా చేయాలని కోరుతూ ఆ కళాశాల కరపత్రాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ఆధ్వర్యంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, 2026-2027 విద్యా సంవత్సరంలో విద్యార్థులు కళాశాలలో అధిక సంఖ్యలో అడ్మిషన్లు తీసుకోవాలని, అందుకోసం కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటేనే కళాశాల దినదినాభివృద్ధి చెందుతుందని, అందుకోసం కళాశాల బోధన, బోధనేతర సిబ్బందిపై ఆధారపడి ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య స్పష్టంగా పేర్కొన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధి కోసం తమ సహాయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, సత్య శోధన్ లతోపాటు బోధనేతర సిబ్బంది లక్ష్మినారాయణ, బాబు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తను మరణించి.. ఆరుగురికి ప్రాణం పోశాడు


Press Release from Jeevandan Telangana

Date: 04-03-2026

Mr. Chandupatla Ambadas S/o Chandupatla Pundarikam, 63 years male resident of Brindavan Teachers Colony, Beeramguda, Ameenpur, Sangareddy, Telangana. He retired as a Government Teacher. He had been suffering from high blood pressure for the past five years. Due to a sudden spike in his blood pressure, he collapsed at home on 28th February 2026 at 08.00 AM. This resulted in an intracranial bleed(IC). Immediately family members took him to private hospital, Hyderabad. After emergency treatment the patient was declared as brain dead on 03rd March 2026.

Mr. Chandupatla Ambadas's wife (Mrs. Ch. Meena) made the heartfelt decision to donate his Kidneys, Liver, Lungs and Corneas helping **six patients** in need.

Donate Organs:

Kidneys - 02
Liver - 01
Lungs - 01
Corneas - 02

**అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** అమీన్ పూర్ పట్టణం బృందావన్ కాలనీకి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అంబదాస్ (63) మరణానంతరం ఆదర్శంగా నిలిచారు. డయాబెటిస్ తో బాధపడుతున్న ఆయన ఫిబ్రవరి 28న అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. ఈ నెల 4వ తేదీన బ్రెయిన్ డెడ్ కావడంతో, ఆయన కుటుంబ సభ్యులు అవయవ దానానికి అంగీకరించారు. దీని ద్వారా ఆయన మరణించినా కూడా ఆరుగురికి కొత్త జీవితాన్ని అందించారు

## యువతి అదృశ్యం.. కేసు నమోదు




**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**ఇస్నాపూర్ పట్టణం చిట్కుల్ లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన 19 ఏళ్ల ధీరజా అదృశ్యమైనట్లు పోలీసులు గురువారం తెలిపారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆమె, బుధవారం కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో, కుటుంబ సభ్యులు పటాన్ చెరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**బొల్లారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** బొల్లారం ఎస్సై కృష్ణారెడ్డి గురువారం కార్మికులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారుసైబర్ మోసగాళ్లు వివిధ ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తారని, అనుమానాస్పద కాల్స్ఓటిపి నంబర్లు అడిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు

## పటాన్చెరు మండలంలో పగలు భారీ చోరీ



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలో చంద్రశేఖర్ రెడ్డి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆయన బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడిన దుండగులు సుమారు 15 తులాల బంగారం, ఒక కిలో వెండిని అపహరించుకెళ్లినట్లు సమాచారం. ఇంటికి తిరిగి వచ్చిన చంద్రశేఖర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# వెలుగుమట్ల భూదాన భూములపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**జరిగిన దానికి మంత్రులు అధికారులు బాధ్యత వహించాలి**

**వెలుగుమట్ల మాత్రమే కాదు ఉమ్మడి జిల్లాలో మొత్తం భూదాన భూముల వివరాల పై శ్వేత పత్రం ప్రకటించాలి**

**బిబి బిజెపి రాష్ట్ర నాయకులు ప్రముఖ సర్జన్ డాక్టర్ శీలం పాపారావు డిమాండ్**

ఖమ్మం , మార్చి 5 **వాస్తవ తెలంగాణ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన వెలుగుమట్ల భూదాన భూములలో తెల్లవారుజామున సుమారు నాలుగు వేలమంది పోలీసులను మోహరించి తీవ్రవాదులను ముట్టడించినట్టు అమాయక పేదలను ముట్టడించి వారి ఇండ్లను ధ్వంసం చేసి , పేదల ను తరిమి వేసిన కుతంత్రంలో జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులే కాకుండా జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని అదేస్థలం లో తిరిగి వారికి శాశ్వత గృహనిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేవలం వెలుగుమట్ల భూదాన భూముల విషయమే కాకుండా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గల మొత్తం భూదాన భూముల వివరాలను శ్వేత పత్రంలో ప్రకటించి , నిజాలను వెల్లడించాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రముఖ సర్జన్ డాక్టర్ శీలం పాపారావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వెలుగులో వచ్చిన అనేక అంశాలను పరిశీలిస్తే ఎక్కడ కూడా మొత్తం నిజాలు బయటకు రాలేదని తెలిపారు. వెలుగుమట్ల భూదాన భూములు 62.6 ఎకరాల విస్తీర్ణం లో ఉన్నాయని , మంత్రులు అధికారులు కేవలం 31 ఎకరాలకు సంబంధించిన విషయాలు మాట్లాడుతున్నారని మిగతా ఎకరాల విషయం ప్రస్తావించడం లేదని దీని వెనుక కారణాలు ఏమిటని ప్రశ్నించారు. ఈ భూదాన భూములు పేదలకు మాత్రమే ధారాధాత్తం చేయాలని , ప్రభుత్వం తన అవసరాలకు ఏమాత్రం వాడుకోకూడదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని గొంతు చించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వయంగా భూదాన భూములనుండి పేదలను బలవంతంగా ఖాళీ చేయడం అమానుషం , అవమానియం అని డాక్టర్ శీలం పాపారావు మండిపడ్డారు. అదేవిధంగా అనేక పార్టీలు , పేదల పార్టీలు అనబడే కమ్యూనిస్టు పార్టీలు కూడా ప్రస్తుతం ఆరోపణలు విమర్శలకు కేంద్రంగా మారడం అంటే .... వారు కూడా ఈ కుట్రలో భాగస్వాములనీ భావించాల్సి వస్తుందని చెప్పారు. నిజంగా బీఆర్ఎస్ పార్టీకి ,ఆ పార్టీ పెద్దలకు పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఈ సమస్యను వారి ప్రభుత్వం ఉన్నప్పుడే పరిష్కరించేవారు అని గుర్తు చేశారు. గతంలో దీ=ా పార్టీ అధికారం లో ఉన్నప్పుడు గోళ్లపాడు ఛానల్, మమతా రోడ్ చీప్రా స్థలాలలో లో ఉన్న ఎన్నో వందల పేదల ఇండ్లు కూల్చి ఆ స్థలాలను బడా బాబులకు కట్టబెట్టి ఇప్పుడు ఈ విషయంపై మాట్లాడటం,అక్కడ ఇల్లు కట్టి నిర్మించి ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో 58 , 59 జీవోలను అనుసరించి పెద్దలకు వారు ఆక్రమించుకున్న భూములకు క్రమబద్ధీకరించిన టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం ఈ పేదలు ఎందుకు గుర్తు రాలేదని ప్రశ్నించారు. గత బి ఆర్ స్ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వాడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రులుగా చలామణి అవుతున్న ఇద్దరికీ , డిప్యూటీ సీఎం గా ఉన్నవారికి వెలుగు



మట్ల భూదాన భూముల గురించి తెలియదా ఎదలు అక్కడ నివాసముంటున్న విషయము సైతం తెలియదు అంటే ఎవరు నమ్మలేరని అన్నారు. దీనిపై ప్రజా ఆందోళన పెరగక ముందే ఎక్కడైతే తొలగించబడ్డారో పేదలు అక్కడే వారికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలనిఆ ఈ రాష్ట్రప్ర భుత్వానికి పేదలపై చిత్తశుద్ధి ఉంటే మిగతా 30 ఎకరాల లో ఉన్న బడా బాబుల ఆక్రమణలు తొల గించి వాటిని పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి సన్మాన కార్యక్రమానికి ఎంఆర్పీఎస్ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేదు -ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ

**వాస్తవ తెలంగాణ న్యూస్:** గజ్వేల్ డివిజన్ ప్రతినిధి మార్చ్ 05, ఎస్సీ వర్గీకరణ ఏ పాలకుడి దయాదాక్షిణ్యాలతో వచ్చింది కాదని “పద్మశ్రీ “ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి పోరాడి సాధించుకున్న విజయమనీ,కొంతమంది తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పాలకులను ప్రసన్నం చేసుకోవడానికి ఎస్సీ వర్గీకరణ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్మానమని మాదిగ ఉద్యోగుల పేరిట కార్యక్రమానికి పూనుకున్నారని,ఈ కార్యక్రమానికి మంద కృష్ణ మాదిగ నేతృత్వంలోని ఎంఆర్పీఎస్ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేదని,ఇది పూర్తిగా మాదిగ జాతికి వ్యతిరేకమైన కార్యక్రమమని,ఈ కార్యక్రమానికి మాదిగ జాతికి ఎలాంటి సంబంధం లేదని,ఈ విషయాన్ని మాదిగ ఉద్యోగస్తులు మాదిగ ప్రజలు గమనించాలని కోరుతున్నామని ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు జాలని బలరాం మాదిగ అన్నారు.వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలో మొదటి నుండి ఉద్యమానికి అండగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎంఈఎఫ్ ) నిలబడిందని,మొదటి నుండి మాదిగ ఉద్యోగుల సమాఖ్య –( ఎమ్ ఈ ఎఫ్ ) సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని ఎంఆర్పీఎస్ కు అనుబంధంగా జాతి ప్రయోజనాలకి అనుగుణంగా ముందుకు సాగుతూ,ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విజయం సాధించేంత వరకు దృఢంగా నిలబడిందన్నారు.మాదిగ ఉద్యోగ సమాఖ్యలోని ఎంతోమంది ఉద్యోగస్తులు తమ సమయాన్ని, తమ శక్తిని,తమ సంపాదనను,తన మేదస్సును జాతి కోసం ధారపోశారన్నారు.ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పేరుతో ముఖ్యమంత్రికి సన్మానం చేయడానికి ఉద్యోగులను పురిగొల్పుతున్న వాళ్ళు జాతి కోసం ఒక చెమట చుక్క ధారపోసిన వాళ్ళు కాదని,ఒక లాఠీ దెబ్బ తిన్నవాళ్ళు కాదని,ఒక కేసు వేసుకున్న వాళ్ళు కాదని,జాతి కోసం ఏ త్యాగం చేసిన వాళ్ళు కాదఅఅ,ఎంఆర్పీఎస్ లో క్రియాశీలకంగా ఉన్న వాళ్ళు కాదన్నారు.కాబట్టి వారికి ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పుకునే అర్హత లేదని,ఎస్సీ వర్గీకరణ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్మానం చేసే నైతికత లేదన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం పాలకులను



పూజించే విధానాలకు పూర్తి వ్యతిరేకమని,మందకృష్ణ మాదిగ మన నాయకుడు,మందకృష్ణన్న అంటే గౌరవం అని చెబుతూనే మంద కృష్ణ మాదిగ కు ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా ఇచ్చామని తప్పుడు సమాచారం మాదిగ ఉద్యోగులకు చెప్తూ పాలకులను పూజించే కార్యక్రమానికి పూనుకోవడం,

జాతిని పక్కదారి పట్టించడం,జాతికి,జాతి ఉద్యమానికి ద్రోహం తలపెట్టడవే అవుతుందన్నారు.మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నడుస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం అనేకమందికి “ సామాజిక భద్రతను “ కలిగించిందని ఎంఆర్పీఎస్ ఉద్యమ ఫలితం ద్వారా “ విద్యా “ అవకాశాలు,” ఉద్యోగ” అవకాశాలు, “పదోన్నతి “ అవకాశాలు , సామాజిక “ భద్రత “ ఇవన్ని పొంది నేడు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సంబంధం లేకుండా, ఎమ్మార్పీఎస్ ఉద్యమ అధినాయకత్వాన్ని సంప్రదించకుండా,ఉద్యమ అధినేత పేరునే ఉపయోగించుకొని ఎమ్మార్పీఎస్ డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ పేరును ఉపయోగించుకొని ముఖ్యమంత్రికి సన్మానం చేయడం ద్వారా పాలకుల మన్ననలను పొంది స్వప్రయోజనాలను నెరవేర్చుకోవాలనే స్వార్థపూరిత, ద్రోహపూరిత విధానాలను మాదిగలు మరియు పీడిత సమాజం గమనించాలన్నారు.ఇది విశ్వాస ఘాతకమైన చర్య,ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో మాదిగలకు రావాల్సిన వాటా న్యాయబద్ధంగా రాలేదని,అది ముఖ్యమంత్రి కూడా తెలుసని 1 శాతం వాటాలో వందల సీట్లు కోల్పోతున్న విషయం ఇప్పుడు విద్యారంగానికి సంబంధించిన అడ్మిషన్లలో మనం చూస్తున్నామని,అందుకే ఆనాడే ఎంఆర్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఈ అంశాన్ని లేవనెత్తి జాతి పక్షాన ఇంకా రావాల్సిన వాటా కోసం మాట్లాడుతున్న సమయంలో ఆ అంశాన్ని పట్టించుకోకుండా 9 శాతం వాటా సరిపోయింది అన్నట్లుగా మాదిగ మేధావుల పేరుతో ముఖ్యమంత్రికి శాలువా కప్పి సన్మానం చేసి జాతికి వ్యతిరేకంగా వ్యవహరించిన ఘటన మాదిగ ప్రజలకు తెలుసు అన్నారు.కనుక అవకాశవాదంతో స్వార్థ ప్రయోజనాలను ఆశించి జాతికి ద్రోహం తలపెట్టాలనే ఎత్తుగడతో ముందుకెళ్తున్న దళారి మేధావుల పట్ల మాదిగలు మరియు పీడిత సమాజం అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నామని అన్నారు.జాతి ప్రయోజనాలు లేని,జాతి ఎజెండా లేని కేవలం వ్యక్తిగత స్వార్థం,వ్యక్తిగత ఉద్యోగ భద్రత,రాజకీయ ప్రయోజనాల కోసం పాలకుల పూజలో, పాలకుల ప్రేమలో పడిపోయే నకిలీ ఉద్యోగులు, మేధావుల పట్ల జాతి అప్రమత్తంగా వ్యవహరించాలని కోరుతున్నామన్నారు.సిఎం సన్మాన కార్యక్రమానికి మాదిగ జాతికి ఎలాంటి సంబంధం లేదని ఎంఆర్పీఎస్ తరుపున తెలుపుతున్నామని తెలిపారు.

## కొండగట్టు నూతన ఈవోగా రమాదేవి బాధ్యతల స్వీకరణ

**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 05 : జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయ పూర్తి స్థాయి ఈఓగా రమాదేవి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఆలయ అర్చకులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, భక్తుల సౌకర్యార్థం మరిన్ని సంస్కరణలు తీసుకువస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరిహరనాథ్, సూపరిండెంట్ సునీల్, సిబ్బంది చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..**

ఆలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో రమాదేవి కీలక ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, బాధ్యతారాహిత్యంగా ఉండేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాన్య భక్తులకు, వీఐపీలకు మధ్య తారతమ్యం లేకుండా అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

**త్వరలో ఆన్‌లైన్ సేవలు, భక్తుల సౌకర్యాలు..**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని త్వరలోనే ఆలయంలో ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తామని ఈఓ స్పష్టం చేశారు. దీనివల్ల భక్తులు ఎక్కడి నుంచైనా దర్శన టికెట్లు, పూజల వివరాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, క్షేత్రాన్ని మరింత ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుతామని ఆమె హామీ ఇచ్చారు.






# విరోష్ రిసెప్షన్‌లో సినీ సెలబ్రిటీస్

## కదలి వచ్చిన సినీ ప్రపంచం

**హైదరాబాద్ తాజ్ కృష్ణా వేదికగా జరిగిన #VIROSH (విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న) రిసెప్షన్ వేడుక కేవలం టాలీవుడ్ స్టార్స్‌తోనే కాకుండా.. బాలీవుడ్ గ్లామర్‌తోనూ మెరిసిపోయింది. ముఖ్యంగా బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్‌ల రాక ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రష్మిక మందన్న నటిస్తున్న తాజా బాలీవుడ్ చిత్రం కాక్ టెయిల్ 2 టీమ్ అంతా ఇక్కడ సందడి చేయడం విశేషం. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనోన్ ఈ వేడుకలో తన అందంతో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. రష్మిక మందన్నతో ఉన్న స్నేహబంధం , వీరిద్దరూ కలిసి నటిస్తున్న `కాక్ టెయిల్ 2`షూటింగ్ సమయంలో ఏర్పడిన సాన్నిహిత్యం కారణంగా కృతి ఈ రిసెప్షన్‌కు హాజరయ్యారు.**

బాలీవుడ్ ఫ్యాషన్ ఐకాన్ కరణ్ జోహార్ తన మార్క్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోయారు. కరణ్ జోహార్‌తో పాటు కాక్ టెయిల్ 2 డైరెక్టర్ హోమీ అదాజానియా, నిర్మాత దినేష్ విజన్ కూడా ఈ విందుకు విచ్చేశారు. రష్మిక బాలీవుడ్ స్నేహితులు: రష్మిక మందన్న బాలీవుడ్‌లో అతి తక్కువ సమయంలోనే మంచి స్నేహితులను సంపాదించుకుంది. ఈ రిసెప్షన్‌కు కాక్ టెయిల్ 2 కోస్టార్ షాహిద్ కపూర్ కూడా హాజరై సందడి చేశారు. అలాగే రష్మికతో గుడ్ బై సినిమాలో నటించిన సీనియర్ నటి నీనా గుప్తా తన భర్తతో కలిసి వచ్చి కొత్త జంటను ఆశీర్వదించారు. వీరితో పాటు మృణాల్ ఠాకూర్ కూడా బ్లాక్ శారీలో మెరిసిపోయి వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బాలీవుడ్ నుండి అనన్యా పాండే కూడా హాజరైంది..





# హాట్ హాట్‌గా పార్వతి మిల్టన్

## మోడల్ రోజ్ గెర్బర్‌తో ఫొటో షూట్

ఒకప్పుడు టాలీవుడ్ లో తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి పార్వతి మెల్టన్ మళ్లీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె.. స్టైలిష్ ఫోటో షూట్ కారణంగా ఇప్పుడు వార్తల్లో నిలిచారు. ఇన్ స్టాగ్రామ్ లో వైరల్ అవుతున్న కొన్ని ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆ ఫోటోలను అమెరికాకు చెందిన ఫోటోగ్రఫీ టీమ్ లిండీ పారిస్ ఫోటోగ్రఫీ షేర్ చేసింది. ఆ ఫోటోల్లో పార్వతి మెల్టన్ మరో మోడల్ రోజ్ గెర్బర్ తో కలిసి కనిపించింది. నార్మల్ గ్లామర్ ఫోటోల కంటే భిన్నంగా.. వింటేజ్ థీమ్ తో చేసిన ఆ షూట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చాలా కాలంగా బయట కనిపించని పార్వతిని ఇలా ఫోటో షూట్ లో చూసి అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎంబ్రేసెడ్ ఇన్ ఎలిగెన్స్ అనే క్యాప్షన్ తో ఆ ఫోటోలను పోస్ట్ చేశారు. ఏ ఫోటో బెస్ట్ అని సెలెక్ట్ చేసుకోవడం కష్టం కావడంతో అన్నింటినీ షేర్ చేశామని ఫోటోగ్రాఫర్ క్యాప్షన్ ఇవ్వడం విశేషం. రోజ్ గెర్బర్ కు కేటీఫ్ఎక్స్ పీడీఎక్స్ మేకప్ చేయగా.. కాస్ట్యూమ్స్ ను రెంట్ విత్ అలీనా అందించారు. స్పెషల్ సెటప్, లైటింగ్, బ్యాక్ డ్రాప్ ఫోటోలకు మరింత అందం తీసుకొచ్చాయి. ఫోటోల్లో పార్వతి మెల్టన్ డార్క్ కలర్ డ్రెస్సులు ధరించి, మిస్టీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఓవరాల్ గా లైటింగ్, స్టైలింగ్ చూస్తే హాలీవుడ్ వెబ్ సిరీస్ పోస్టర్ లా అనిపిస్తుందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఇది ఏదైనా ప్రాజెక్ట్ షూట్ లో భాగమా.. లేక కేవలం క్రియేటివ్ ఫ్యాషన్ ఫోటోషూట్ మాత్రమేనా అని అడుగుతున్నారు.



# మంచు మనోజ్‌తో రాశి రొమాన్స్

## డెవిడ్ రెడ్డిలో స్పెషల్ సాంగ్

మంచు మనోజ్ హీరోగా హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'డేవిడ్ రెడ్డి'. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన ఒక వీరోచిత గాథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా అంతా బ్రిటిష్ వారిపై పోరాడిన 'డేవిడ్ రెడ్డి' అనే యోధుడి చుట్టూ తిరుగుతుంది. ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా 'వార్ డాగ్' అనే బైక్ నిలవనుంది. సుమారు 700 కేజీల బరువుతో ప్రత్యేకం గా డిజైన్ చేసిన ఈ బైక్ మనోజ్ క్యారెక్టరైజేషన్‌ను ఎలివేట్ చేయబోతోంది. ఇక ఈ సినిమాలో కోలీవుడ్ హిట్ మూవీ 'ప్రిన్స్' ఫేమ్ మరియా కథానాయికగా నటిస్తోంది.

ఈ మూవీకి సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక మాస్ ఐటెం సాంగ్ ప్లాన్ చేసినట్లు, అందులో మనోజ్‌తో కలిసి స్టెప్పులు వేయడానికి టాలెంటెడ్ బ్యూటీ రాశి ఖన్నాను ఎంపిక చేసినట్లు సమాచారం. ఒక పక్క పవర్ ఫుల్ పీరియాడిక్ కథను చెబుతూనే, ఈ సినిమా కథ మరోపక్క రాశి ఖన్నా స్పెషల్ సాంగ్‌తో మాస్ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చాలా కాలం తర్వాత మనోజ్ నుంచి వస్తున్న ఈ మాస్ బొమ్మపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.

# బంతి భోజనంలో ఆషికా రంగనాధ్!

ఒకప్పుడు తెలుగు లోగిళ్లలో బంతి భోజనాలే హైలైట్. వందమందికి ఒకేసారి ఆరిటాకులో పదార్ధాలు, కుర్చీలు, టేబుళ్లు వేసి వడ్డించడం ఎంతో ప్రత్యేకంగా ఉండేది. కానీ తెలుగింట ఎక్కడా బంతి భోజనం కనిపించలేదు. అంతా బఫ్పెట్. ఈవెంట్ ఏదైనా బఫెట్ ఫాలో అవుతున్నారు. అయితే కన్నడ లో మాత్రం ఇప్పటికీ బంతి భోజనం స్టైల్ కొన సాగుతోంది. అదీ సామాన్య కుటుంబంలో కాదు. ఓ సెలబ్రిటీ కుటుంబం ఇంట బంతి భోజనం ఇప్పుడు హైలైట్ గా మారింది. అందులోనే ఓ స్టార్ హీరోయిన్ నలుగురితో బంతి భోజనం లో కూర్చుని భోజనం మరింత ఇంట్రెస్టింగ్ వివరాల్లోకి వెళ్తే..ఇటీవల ఆషీకా రంగనాధ్ తన సొంత ఊరిలో కుటుంబ వేడుకలో భాగంగా జరిగిన ఒక సంప్రదాయ విందులో పాల్గొంది. అక్కడ అందరితో కలిసి కింద కూర్చుని, అరటి ఆకులో వడ్డించిన బంతి భోజనాన్ని ఆమె ఎంతో ఇష్టంగా ఆస్వాదించింది. దానికి సంబంధించిన ఫోటోలను అమ్మడు తన సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేసింది. అంతేనా ఆ పిక్ కు ఓ క్యాప్షన్ కూడా ఇచ్చింది. –పక్కా లోకల్.. బంతి భోజనం అంటే ఇష్టం– అంటూ రాసుకొచ్చింది. పట్టు



పరికిణి ధరించి పక్కా పల్లెటూరి అమ్మాయిలా ఆషీకా ముస్తాబైన వనం చూస్తే రెండు కళ్లు సరిపోవు. ఎంత ఫ్యాషన్ వరల్డ్ లో ఉన్న సంప్రదాయాన్ని ఎంత మాత్రం మిస్ అవ్వలేదు. గ్లామరస్ హీరోయిన్‌గా కొనసాగుతున్నా? తన మూలాలను మర్చిపోకుండా ఇలా అందరితో కలిసి భోజనం చేయడంపై ఆమెలో నిరాడంబరతను తెలియజేస్తుంది. ఇలా బంతి భోజనం చేసింది ఆషీకా ఒక్కరే కాదండోయ్. సాయిపల్లవి, సమంత, కీర్తి సురేష్, అనుష్క శెట్టి , రష్మికా మందన్నా, నయనతార వంటి భామలు కూడా వివిధ సందర్భాల్లో బంతి భోజనాలు చేసిన బ్యూటీలే. అనుష్క, రష్మిక కన్నడ బ్యూటీలు కాబట్టి ఈ భోజనం గురించి వారికి అంత కొత్తగా అనిపించదు.

ఇంట్లో పండుగల సమయంలో, పుణ్యక్షేత్రాలకు వెళ్ళిన సమయంలో సెలబ్రిటీలు ఎవరైనా సహజంగా బంతి భోజనాల్లో కనిపిస్తుంటారు. ఆషికా కెరీర్ విషయానికి వస్తే –నా సామిరంగ– విజయంతో వెలుగులోకి వచ్చిన బ్యూటీ కి ఇంకా అను కున్న స్థాయిలో అవకాశాలు రాలేదు. ఇటీవలే –భర్త మహాశయులకు విజ్ఞప్తి– అంటూ ఓ చిత్రంలో నటించింది. కానీ ఆ చిత్రం అనుకున్న విధంగా కనెక్ట్ అవ్వలేదు. ప్రస్తుతం చేతిలో ఉంది –విశ్వంభర–. అమ్మడి కెరీర్ లో ఇది పెద్ద ప్రాజెక్ట్ . సక్సెస్ అయితే కెరీర్ పరంగా కొంత వరకూ కలిసొస్తుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794